# స్వయంవరం

— జొన్నలగడ్డ లలితాదేవి

ఆ రోజు అక్కడ ఓ ఇంటర్వ్యూ జరుగుతోంది. అది ఏ కంపెనీకో చెందిందనుకుంటే పొరబాటే. అచ్చమయిన ఆంధ్రుల ఆడబడుచు, ఓ పాతిక లోపు వయసున్న అందమైన ఆడపిల్ల చేస్తున్న 'వర' ఇంటర్వ్యూ అది. పూర్వ:కాలంలో వరమాలని తమ కూతురికిచ్చి వచ్చిన వరులలో ఆమెకి నచ్చిన వ్యక్తి మెడలో వేయించి స్వయంవరం జరిపించేవారు రాజులు.

రాజులు–రాజ్యాలూ లేకపోయినా ఆనాటి కొన్ని పద్ధతులే నవీన రంగుహంగులతో ఈనాటికీ జరుగుతున్నాయనడానికి ఓ నిదర్శనం పేపర్లలో పెళ్లి ప్రకటనలు, వధూవరుల ఎంపిక.

ఈనాడు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న అమ్మాయి విష్ణు వందిత. ఎం.ఎస్‌సి గోల్డ్ మెడలిస్టు. ఆమెకి తగిన వరుడిని ఎంచుకునే బాధ్యత ఆమెకే వదిలివేశారు తల్లిదండ్రులు. ఈనాటి అయిదు నిముషాల పెళ్లి చూపుల తతంగంలో ఒరిగిపడేదేం లేదని అబ్బాయి గాని, వాళ్ల తాలూకు వాళ్లుగాని మర్యాదగానే ప్రవర్తించవచ్చని, ఆ . తరువాత తమ విశ్వరూపాలు ప్రదర్శించే అవకాశాలు ఉన్నాయని, అందుకనే ఇన్ని పెళ్లిళ్లు ఇంత అస్తవ్యస్తంగా తయారై పేపర్లలో వార్తలవుతున్నాయని అదేపనిగా ఇంట్లో వాదిస్తుంటే విసిగిపోయిన అమ్మానాన్నలు 'సరే నీ దృష్టిలో అన్ని విధాలా మంచి అన్న వ్యక్తిని నువ్వే చూసుకో – నాలుగు అక్షింతలు వేసి మా బాధ్యత తీర్చుకుంటాము' అని పచ్చజెండా చూపించాక రంగంలోకి దిగింది విష్ణు వందిత.

ఆమె స్వయంగా పేపరు ప్రకటన ఇవ్వగానే సమాధానాలు బాగానే వచ్చాయి.

'అసలు అమ్మాయి ఎలా వుంటుందో చూద్దాం' అన్న ఆసక్తితో కొందరు..

'చదువు బాగానే చదివింది, ఆస్తి ఎంత వుందో నుకుంటూ కొందరు..

'ఫారెన్ ఛాన్స్ ఏమన్నా తగులుతుందేమో' అన్న వుబలాటంతో కొందరు పాశ్చాత్య ప్రియులు..


మొత్తం మీద అన్నిరకాలవారూ అప్లయ్ చేశారు ఫోటోతో సహా.

వచ్చిన అప్లికేషన్లనన్నింటినీ స్వయంగా పరిశీలించింది వందిత. అందులో ఆమెకి బాగా నచ్చినవి, వడపోతలతో తేలినవి నాలుగు మాత్రమే. ఆ నలుగురూ అందగాళ్ళే, బాగా చదువుకున్న వారే – ముగ్గురికి ఉద్యోగాలున్నాయి. ఒకతనికి మాత్రం ఎక్కడా జాబ్ రాలేదు. కాని వచ్చే అవకాశాలు వున్నాయి.

ఆ రోజు ఆ నలుగురూ ఇంటర్వ్యూకి పిలవబడ్డారు. అయితే అందరికీ ఒకే టైము కాదు. నలుగురికి నాలుగు రకాల టైముల్లో. మొదటగా పిలువబడిన వ్యక్తి సరిగ్గా టైమ్‌కే వచ్చాడు.

ఆమెకి సాయంగా ఆమె ఫ్రెండ్ సావిత్రి వచ్చింది. వచ్చిన వ్యక్తులను టిక్ పెట్టుకోవడం ఆమె వంతు. వందిత అడిగే ప్రశ్నలకు వారిచ్చే సమాధానాలు చకచకా నోట్ చేయాల్సిన బాధ్యత కూడా ఆమెదే. అందు నిమిత్తం నాలుగు పేపర్లు రెడీ చేసి పెట్టారు.

వందిత లేత నీలం రంగు చీర, మ్యాచింగ్ బ్లౌజు వేసుకుని చేతికి ఒక గాజు, మరో చేతికి



రాచీతో అతి సింపుల్‌గా వుంది.

ఆ వ్యక్తి వస్తూనే నమస్కారం చేశాడు.

"రండి-కూర్చోండి" అంది వందిత ఎంతో మార్దవంగా.

"థాంక్స్" అంటూ కుర్చీలో కూర్చున్నాడు.

"మీ పేరు సుధాకరరావు కదూ" - ప్రక్కనించి సావిత్రి అడిగింది.

"అవును."

"మీకు మానించి కార్డు ఎప్పుడందింది? అది తెచ్చారా?"

"తీసుకు రాలేదు. కాని నిన్న అందింది!"

"మీ ఫ్యామిలీ బ్యాగ్రౌండ్ చెప్పండి."

"మా ఇంట్లో నేనే ఆఖరువాడ్ని, పెళ్ళి కావాల్సినవాడిని."

"అంటే మీ కుటుంబ సభ్యులెందరు?"

"మా డాడీ - మమ్మీల దగ్గర నేనుంటాను. మా అన్న-అక్క చెరో చోటా వున్నారు జాబ్‌చేస్తూ" అని ఆగి

"ఇంతకీ వందిత గారెవరు?" అని అడిగాడు సుధాకరరావు.

"ఆమె వందిత" చూపించింది సావిత్రి.

"అంటే మీ అన్నగారికి, మీ అక్కగారికి వివాహాలు కాలేదా?" వందిత అడిగింది.

"అయ్యాయి. మా వదిన డాక్టరు. పల్లెలో ప్రాక్టీస్ చేస్తూ ఆమె అక్కడ - మా అన్న ఉద్యోగరీత్యా జబల్పూర్‌లో. మా అక్క లెక్చరరు, మా బావగారు వేరే వూళ్ళో అంటే పల్లెలో వ్యవసాయం చేస్తూ అక్కడే వుంటారు. ఆయన అగ్రికల్చర్ బి.ఎస్.సి పాసయ్యారు. మా నాన్నగారు రిటైరైన హెడ్మాస్టరు."

సావిత్రి చకచకా రాసేస్తోంది అతని వివరాలన్నీ. వందిత నిశితంగా చూసింది అతని వంక.

"అయితే మీ భార్య ఉద్యోగరీత్యా వేరే వూళ్ళో వుంటే ఎవరికీ అభ్యంతరాలు వుండవన్న మాటేగా?"

"అంటే" అయోమయంగా అడిగాడు సుధాకర్.

"ఏం లేదు. నేను ఎం.ఎస్‌సి. పాసయ్యాను. ఉద్యోగం రాగానే ఏ వూరు వెళ్ళినా మీరు అభ్యంతరపెట్టడానికి ఏం లేదుగా!"

"నేను వున్న చోట మాత్రమే నా భార్య ఉద్యోగం చేయాలని నా కోరిక. మా వంశ ఆనవాయితీని చెరిపేయాలని- ఈ వయసులో మావాళ్ళకి మనస్తాపం కలిగించకూడదని నా ఆశ" స్థిరంగా అన్నాడు సుధాకర్.

"పోనీ మీరే మీ భార్య పని చేసే చోట వుద్యోగం చూసుకుంటే పోలా!"

"పోతుంది. కానీ అలా వున్న ఉద్యోగాలు వూడగొట్టుకుని వేరే ఉద్యోగం కోసం వెంపర్లాడటం, అందునా భార్య సంపాదన తింటూ కూర్చోవడం



వాకసలిష్టం వుండదు. నేనే కాదు మా అన్నకీ అదే అభిప్రాయం. కనకే అలా జబల్పూరులో ఉద్యోగధర్మంగా అతను, ప్రజాసేవ చేస్తూ మా వదిన అలా విడివిడిగా బ్రతుకుతున్నారు. నా భార్య ఉద్యోగిని కావాలన్న పట్టింపు నాకు లేదు. హాయిగా కూర్చోవచ్చు."

"కానీ కాస్తంత ప్రయత్నాలు చేస్తే కథ అంత నిరాశాజనకం అయ్యేది కాదేమో గదా మీ కుటుంబానికి" వందిత సూటిగా అడిగింది.

"కావచ్చేమో. కాని నేనంత లోతుగా వాళ్ళ వ్యవహారాలు చర్చించడానికి చివరివాడిని గదా!"

"బాగానే వుంది!" అంది మందహాసం చేస్తూ వందిత.

"మీకు బాగుందేమో గాని మీ విషయాలు ఏవీ బయటకు రానీయక మావి మాత్రమే అడుగుతున్నారు. మరి మీ విషయాలు కూడా మాకు తెలియాలిగా సాంతం?"

"ఇంటర్వ్యూకి వచ్చిన వాళ్ళు ప్రశ్నలకి జవాబులివ్వడం సంప్రదాయం గాని – ఇంటర్వ్యూకి పిలిచిన వారిని ప్రశ్నించటం పద్ధతి కాదుగదా!" సావిత్రి అందుకుని జవాబిచ్చింది.

"వందిత నవ్వి: నేను ప్రకటన ఇస్తూనే మూడు వంతుల వివరాలు ఇచ్చాను. మిగిలిన ఒక వంతూ నేను సెలక్టు చేసుకున్నాక మాత్రమే చెప్పబడతాయి."

"సారీ" అన్నాడు చప్పన సుధాకర్.

"సరే! మీరింక వెళ్ళవచ్చు" వందిత లేచి నిలబడింది.

"ఓ.కె" అంటూ లేచి "బై! బై" అంటూ ఇద్దరికీ చెప్పి బయటకు వచ్చేశాడు సుధాకర్.

"ఎలా వున్నాడే ఇతగాడు!" అంది సావిత్రి.

"నా మాటలేంగాని – నీ కెలా వున్నాడో చెప్పు" అంది వందిత.

"మనిషి నిదానస్తుడిలానే వున్నాడు గదూ."

వందిత తల పంకించి వూరుకుంది.

"మరో పావుగంటలో మిస్టర్ క్రాంతికుమార్ వస్తాడు గదా" అంటూ లేచి వెనక గదిలోకి వెళ్ళిపోయింది. మరో డ్రస్ మార్చడానికి.

చెప్పిన టైముకు ఠంచనుగా వచ్చాడు క్రాంతికుమార్.

అతన్ని సాదరంగా ఆహ్వానించింది సావిత్రి. వందిత మెల్లగా లోపల కర్టన్ తొలగించి నిశితంగా చూసింది అతని కేసి. చామన ఛాయ రంగులో సన్నగా – పొడవుగా స్లఫ్ కలర్ పాంట్, లైట్ షర్టు టక్ చేసుకున్న అతను చూపులకు ఆకర్షణీయంగానే వున్నాడు.

వందిత కేసి క్షణం పరిశీలనగా చూసి "గుడ్ మార్నింగ్" అన్నాడు మందహాసంతో.

వందిత విష్ చేసి వచ్చి కుర్చీలో కూర్చుంది అతనికి ఎదురుగా.

అతను పంపిన దరఖాస్తు ఆమె ఎదురుగా వుంది. అందులో వివరాలు ఆమెకి గుర్తు వున్నాయి.

"మీ హాబీ లేమిటి?" అని అడిగింది వందిత.

"పాటలు వినడం."

"ఏ రకం పాటలు?"

"కర్ణాటక సంగీతం అని మాత్రం చెప్పను. సినిమా పాటలు, నాకిష్టమైన సినిమా పాటలన్నీ క్యాసెట్స్ తయారు చేయించుకుంటాను. అవి ఇంట్లో వున్న కాసేపూ వింటూనే వుంటాను."

"ఏ సినిమా పాటలు?"

"స్వయం కృషి – ఖైదీ – ఆపద్బాంధవుడు, రుద్రవీణ, చంటబ్బాయి, ఆరాధన" అంటూ లిస్టు చదవబోయాడు క్రాంతి కుమార్.

"సో – మీరు చిరంజీవి ఫానా?" నవ్వుతూ అడిగింది సావిత్రి ఠక్కున అందుకుని.

"మీరెలా అనుకున్నా ఇబ్బంది లేదు. ఎక్కువ భాగం చిరంజీవి చిత్రాల పాటలే వున్నాయి. మిగతా వారి పాటలు తలా ఒక క్యాసెట్ చేయించాను. అందుచేత అందరి పాటలూ నాకు నచ్చినవి వింటూ వుండటం నా హాబీగా మీరు గమనించారనుకుంటాను."

"అయితే మీరు ఫస్టు డే – ఫస్టు షో కాండిడేట్ అనుకుంటాను" అంది వందిత.

"కాదు – ఫస్టు డే – లాస్ట్ షో కాండిడేట్‌ని. పాపం టిక్కెట్ల కోసం అర్ధరాత్రి నుంచీ సినిమా హాళ్ళ వద్ద క్యూల్లో పడిగాపులు పడే సోదర బంధువుల కోసం డ్రమ్ముతో టీ పోసుకుని వాళ్ళకి తెల్లవార్లూ అందిస్తూనే వుంటాను ఏ హాలు దగ్గర జనం వుండిపోతే అక్కడ. ఆ వచ్చిన డబ్బులు టీ కాచిన మా అమ్మకి తెచ్చి అందించి మా తమ్ముడికి వాటాలు ఇచ్చి మిగిలింది రాత్రి సినిమా టిక్కెట్టుకు ఖర్చు పెట్టుకుంటాను."

"అయితే మీరు టీ అమ్ముతున్నానే అని ఫీలవరా!"

"ఫీలవడం ఎందుకు, పోలీసుల చేత దెబ్బలు తింటూ, క్యూలలో ఇరుక్కుపోయి – టిక్కెట్ల కోసం అలా కుమ్ములాడుకుంటూ నానా అవస్థలు పడే తోటి సోదరుల కోసం టీ పట్టుకుపోయి అందిస్తే తప్పేమిటి? నేను పెద్ద ధనవంతుడిని కాను గనక డబ్బుకే అమ్ముకుంటున్నాను" అన్నాడు క్రాంతి కుమార్.

వందిత క్షణం అతన్ని తదేకంగా చూసింది.

"మీరిక వెళ్ళవచ్చు" అంది చప్పన.

వెంటనే లేచాడు క్రాంతికుమార్.

ఇద్దరికీ నమస్కారం చేసి బయటకు వెళ్ళిపోయాడు.

"వట్టి సినిమా పిచ్చిగాడనుకున్నావా, మరేం ప్రశ్నలు వేయలేదు!" అంది సావిత్రి ఆశ్చర్యంగా.

"అవసరం లేదే. ఆ అబ్బాయి మాటలలోనే అతని తత్వం అర్థమయిపోయింది. వివరాలు ఇందులో వుండనే వున్నాయి. ఇంకెందుకని పంపేశాను."

"సరే! ఇంకో అరగంటలో మూడవ కాండిడేట్ వన్నెల బలరాముడు రాగలడు. రెడీ అయిపో" అంది సావిత్రి నవ్వుతూ.

వందిత కూడా నవ్వి అలాగే కూర్చుండిపోయింది ఆలోచిస్తూ. అయిదు నిముషాలు గడిచాక లోపలకు వెళ్ళి చుక్కల చీర కట్టుకు వచ్చింది.

చెప్పిన టైముకు రెండు నిముషాలు ముందే వచ్చాడు బలరాం.


వందితని – సావిత్రిని చూసి విష్ చేశాడు.

"కూర్చోండి" అంటూ కుర్చీ చూపించింది సావిత్రి.

"మీరు రైల్వేలో పనిచేస్తున్నారన్నారు. ఎంతకాలం నుంచీ!"

"దాదాపు సంవత్సరం కావస్తోంది."

"మీ నాన్నగారు!"



"మా నాన్న గారు నా చిన్నప్పుడే పోయారు!"

"సో – మిమ్మల్నందర్నీ మీ అమ్మగారే కష్టపడి పైకి తెచ్చారన్న మాట"

"ఎవరికోసం తెస్తారండి! కన్నాక ఆమాత్రం కష్టపడి పైకి తేవడం ఓ గొప్పా?" బలరాం మాటలకు ఒకరి మొహాలొకరు చూసుకున్నారు వందిత – సావిత్రి.

"మీది ట్రాన్సఫర్ల ఉద్యోగం అనుకుంటాను. ఊరు మారినప్పుడు మీ అమ్మ గారిని – కుటుంబ సభ్యులని తీసుకు వస్తారా!"

"ఎందుకు దండుగ? వాళ్ళు ఎక్కడుంటారో అక్కడే వుంటారు. నేను– నా భార్య తప్ప ఎవరూ అక్కర్లేదు ఏ వూరు పోయినా."

"మరి వారికి జీతంలో కాస్త ఎం.ఓ. చేస్తారా?"

"ఎలా కుదురుతుంది? నా అవసరాలు నాకుంటాయి. మిగిలిన తమ్ముడు, చెల్లెళ్ళు ఏదో కష్టపడుతున్నారెండి. వాళ్ళందులోనే సరిపెట్టుకుంటారు."

"మీరిక వెళ్ళొచ్చు" తక్కున లేచి నిలబడింది వందిత.

"అడిగాననుకోకండి– మీకు నేను నచ్చానా?" ఆత్రుతగా అడిగాడు బలరాం.

"నచ్చలేదు. నచ్చరు కూడా"

తెల్లబోయి చూశాడు బలరాం.

"ఏం?" అని అడిగాడు నీళ్ళుకారిపోతూ.

"తల్లిని గౌరవించలేనివాడివి. భార్యని మాత్రం ఏం గౌరవిస్తావు? ఏరు దాటాక తెప్ప తగలేసే నీలాంటి స్వార్థపరులు నాకు నచ్చరు" అంటూ లోపలికి వెళ్ళిపోయింది వందిత విసురుగా.

ఏం మాట్లాడాలో తెలియక బయటకు వచ్చేశాడు బలరాం.

"ఏమిటే అంత కుండబద్దలు కొట్టినట్టు చెప్పావు?" అంది సావిత్రి ఆశ్చర్యంగా.

"ఇంక ఇతగాడిని గుర్తుచేయకు" అంది చిరాగ్గా వందిత.

సావిత్రి తక్కున నోరు మూసేసింది.

"ఇంక ఆఖరు వ్యక్తి నిరుద్యోగి గోవిందరావు వున్నాడు" అంది సావిత్రి దరఖాస్తు తీసుకుని చూస్తూ.

ఆ కాగితం అందుకుని తనూ మరోసారి అన్నీ చదివింది వందిత.

"ఇంకో అరగంటలో అతనూ వస్తాడు" అంది వందిత.

గోవిందరావూ ఠంచనుగానే వచ్చాడు. ఇద్దరికీ చేతులు జోడించి నమస్కరించి కుర్చీలో కూర్చున్నాడు.

గోవిందరావుని ఒక్క క్షణం పరిశీలనగా చూశారిద్దరూ. మంచి రంగుతో కళకళలాడే ముఖంతో అతి ప్రశాంతంగా కనిపిస్తున్నాడతను.

## నో భయమ్స్



కొస్త మర్యాదస్తుడైన వాడికీ నాకూ ముడిపెట్టి వార్తలు రాస్తే నేను పట్టించుకోను అంటోంది హీరా. కొత్తలో నామీద వచ్చే గాసిప్ చూసి చాలా బాధకలిగేది. ఇప్పటికి నాకు చాలా మందితో పెళ్ళి చేశారు పత్రికల వాళ్ళు. ఇప్పుడు వాటిని నేనంతగా పట్టించుకోను. నాకూ ఇల్లూ, వాకిలి, స్నేహితులు, నాకంటూ ఓ ప్రపంచం వుంది. పీటికి ఖేదపడను అని ఈమె సమాధానమిచ్చింది.

"మాలో వందిత ఎవరో చెప్పగలరా?" నవ్వుతూ అడిగింది సావిత్రి.

కుర్చీలో కూర్చున్న వందిత కేసి చూస్తూ "వందితగారు వీరే!" అన్నాడు నవ్వుతూ.

వందిత అవునన్నట్టు చిరునవ్వు నవ్వింది.

"ఇంతకీ మీకు ఉద్యోగం వచ్చిందా లేదా?" అంది సావిత్రి.

"అవి వస్తూ వుంటాయి మా విజయవాడ రైల్వే స్టేషన్‌లో రైళ్ళలాగే. పోవడం కూడా అలాగే పోతూ వుంటాయి. ఓ యేడాది పనిచేసేసరికి నా దురదృష్టం ఏమిటో గాని ఏదో కారణం చేత చాలించుకోవలసి వస్తోంది. ఇప్పటికి ప్రైవేటు ఉద్యోగాలు నాలుగు చేశాను. మొన్ననే ఓ చోట మళ్ళీ చేరాను"

"ఎందుకలా అన్ని ఉద్యోగాలు మారారు?"

"నాకు దొరికినవన్నీ పైకి రావడానికి అవకాశాలు లేనివే– ఆ జీతం రాళ్ళతో గొడ్డు చాకిరీ అలా చేసుకుంటూ పోవడం అయిపోతోంది. పోనీ అని సరిపెట్టుకున్నా నా మొహం చూస్తే ప్రతివారికీ రెట్టింపు పనులు చేయించుకోబుద్ధి అవుతుంది. అక్కడే ఓర్పు సన్నగిల్లి, జీతాలు చాలక వదులుకోవలసి వస్తోంది. మంచి జీతమిస్తే పగలు రాత్రి కష్టపడతాను– ఏం లాభం, ఆ మాట ఎత్తరు" బాధగా అన్నాడు.

"మీ హాబీలేమిటి?"

"పుస్తకాలు చదవడం– పాటలు వినడం. బుద్ధి పుట్టినప్పుడల్లా దేవాలయాలకేసి వెళ్ళడం. నాకు వెంకటేశ్వరస్వామి అన్నా, దుర్గాదేవి అన్నా చాలా చాలా ఇష్టం. ఆ రెండు తప్ప మరో గుడికి వెళ్ళను. ఎవరన్నా కాస్త సాయం అడిగితే నాకు చేతనయినంతవరకు చేస్తుండడం నా వీక్‌నెస్. బయట ఎంత కష్టపడినా ఇంట్లో అంతా ఒక చోట కూర్చుని కబుర్లాడుతూ సరదాగా గడపాలని అనుకుంటాను– రాత్రి పదయినా పదకొండయినా మా ఇంట్లో ఆ కార్యక్రమం అలా సాగుతూనే వుంటుంది. అప్పుడప్పుడు సినిమాలకు పోతుంటాను. హిందీ తెలుగు.. ఇంగ్లీషు.. ఏది బాగుందనిపిస్తే అది చూస్తాను. అలాగే నాకు వచ్చే ఆమె కూడా సరదాగా కలివిడిగా వుండే అమ్మాయి కావాలని కోరుకుంటాను" అంటూ ఆగి– "మీకు బోరు కొట్టిస్తున్నానా?" అని అడిగాడు గోవిందరావు.

"లేదు, చెప్పండి" అంది వందిత.

"ఇంతకీ మీ భార్యని ఎలా పోషించుకోవాలని మీరనుకుంటున్నారు?"

"ఎలా ఏముంది! ఏదైనా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కింద షాపు పెట్టుకోవాలన్నా డబ్బు వుండాలి. బాంక్ లోను కావాలన్నా కొంత సొమ్ము చూపాలి. రికమండేషన్లూ వుండాలి. అందుకే అదీ చేపట్టలేకపోయాను. ఇలాగే ఏదో వుద్యోగం మంచిది వచ్చి నాలుగురాళ్ళు జీతం పెరిగితే నాకు సమస్యేముంటుంది! ఇష్టపడితే నా భార్య ఉద్యోగం చేసి ఆదుకుంటుంది. అలా వుద్యోగం చేసి నాకు చేదోడు వాదోడుగా వుండే అమ్మాయి అయినా కావాలి– ఏదన్నా బిజినెస్ పెట్టించడానికి దారి ఏర్పరచే అమ్మాయి అయినా కావాలి– లేదా తన వారి పరపతితో మంచి పోస్టు వచ్చేలా చూడగలిగే అమ్మాయి అయినా కావాలి. ఏదీ లేదనుకుంటే నేను ఎంత తెస్తే అంతకే సంతుష్టిపడే అల్పసంతోషయినా కావాలి" అన్నాడు నవ్వుతూ గోవిందరావు.

వందిత అతనికేసి ఒకసారి చూసి "మీరింక వెళ్ళవచ్చు" అంది.

"థాంక్స్– నా అభిప్రాయాలన్నీ ఓపిగ్గా విన్నందుక్కూడా" అంటూ నవ్వి బయటకు వచ్చేశాడు.

"నువ్వు ఎవరిని సెలక్ట్ చేస్తావు?" అడిగింది వందిత నవ్వుతూ సావిత్రిని.

"బాగుంది. స్వయంవరం నీకు. నేను కేవలం ప్రేక్షకురాలినే."



మిగతా కావ పేజీలో